కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాలి

మధిర, ఫిబ్రవరి16: బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో, గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని శ్రేణులకు సూచించారు. ఇలాంటి జన్మదిన వేడుకలను కేసీఆర్ మరిన్ని జరుపుకునేలా ఆలయాల్లో, చర్చిల్లో, మసీదుల్లో పూజలను నిర్వహించాలని కోరారు.

రేపు ఖమ్మంలో మదర్సా రుఖయ్య లిల్ బనాత్ సభ

ఖమ్మం ఫిబ్రవరి 16: ఖమ్మం నగరంలోని సెయింట్ మేరీస్ ఉన్నత పాఠశాల ఆవరణలో మదర్సా రుఖయ్య (ర.జి.) లిల్ బనాత్ రెండో వార్షికోత్సవ సభను ఈనెల 18న నిర్వహించనున్నట్లు మదర్సా కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ముఫ్తీ అబ్దుల్ ఖాలిక్ సహబ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజున సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ సభ రాత్రి 10 గంటల వరకూ కొనసాగుతుందని అన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **కాటీపల్లి వానవి, W/o: ప్రవీణ్‌కుమార్, వయస్సు** : 33 సం॥లు, వృత్తి : గృహిణి, **నివాసం** : ఇ.నెం. 4-2-151/344/ఏ/1/1, టీచర్స్‌కాలనీ, శ్రీనివాసనగర్, ఖమ్మం (రూరల్), వెంకటగిరి, ఖమ్మం రూరల్, గుడిమళ్ళ, ఖమ్మం, గాంధీచౌక్, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా రిజిష్ట్రారు, మధిర సబ్ రిజిష్ట్రారు వారి పరిధిలోని ఖమ్మం జిల్లా పరిషత్ మధిర మండల పరిషత్ మధిర రెవిన్యూ మండలం మధిర మున్సిపాలిటీ పరిధిలోని దిడుగుపహాడ్ గ్రామ రెవిన్యూ రికార్డుకు చెందిన సర్వే నెం. 65 మింజమలి ప్లాటు నెం.10 గా గల విస్తీర్ణం : 200-00లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమును ఈ రోజుననే నేను మీకు విక్రయించి స్వాధీనపరచడమైనది. **డాక్యుమెంట్ నెం. 1522/2021**గల అట్టి స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు :**తూర్పు:** ప్లాటు నెం.8, **పడమర** : 20 అడుగుల వెడల్పు గల ప్రతిపాదిత రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.11, **దక్షిణం** : ప్లాటు నెం.9

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

PUBLIC NOTICE

Under the instructions of my client M/S Shriram Finance Ltd. **Khammam-III Branch** Rep.by its Branch Manager it is stated the **Smt. Prathigadapa Bhagya Laxmi,** W/o. Bapi Raju, 55 years, occ: House wife, H.No. 5-7-200/11/57/201, Aditya Emerald Apartments, Ramachandraiah Nagar, SBIT College Road, Khammam, Khammam District, is creating mortgage against her property shown below as security for the proposed trade loan. If anybody having any objection, they can send the objections to me or to my client within 5 days from the date of publication of this notice and further objections if any shall not bind my client.

Schedule of Property - I : (The property on which"Aditya Emerald" a condominium has been costructed) Plot No: 57, 58, 65 & 66 (each admeasuring 277.77Yd') forming a single compact block having size : 125' Feet x 80' Feet, bearing Door No: 5-7-200/11/57, being total extent of 1111.08 Sq.yards or equivalent to 929 Sq.Meetres, being part of Sy.No: 41/B, **Document No: 12764/2019** within the Revenue limits of Pakabanda situated at Mamata General Hospital vicinity, Khammam Municipal Corporation and Urban mandal and District, under territorial jurisdiction of the registration district and sub-district of Khammam, which is within limits of the following boundaries : **East :** 40'Feet wide road, **West :** 40' Feet wide road, **North:** Plont No: 56 & 67 **South:** Plot No: 59 & 64.

Schedule of Property - II : (Description of the flat which is hereby sold and delivered possession by the vendor to the vendee) All that premises, the Residential Tenement bearing Flat No: 601, in the 5th Floor, (S+G+5) with a built-up area of 765 Sq.feet together with proportionate undivided share in the above cited Site admeasuring 24.00 Sq.yards, **Document No: 12764/2019** Along with a one car parking area earmarked in the Stilt Floor on the Premises of "Aditya Emerald" which is within the following boundaries : **East :** Open to Sky, **West :** Open to Sky, **North:** Open to Sky, **South:** Open to Sky,

G.HARENDER REDDY, Advocate
Cell : 9848022542

గ్రామీణ బంద్ సంపూర్ణం

మూడు వ్యవసాయ చట్టాలూ రద్దు చేసి కనీస మద్దతు ధర ప్రకటించాలి

సమ్మె హక్కులు కాలరాయొద్దు.. సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేయొద్దు..

సార్వత్రిక సమ్మెలో విపక్ష పార్టీల నేతలు, కార్మిక, రైతు సంఘాల నాయకులు

రఘునాథపాలెం : ఇల్లెందు రోడ్డుపై బైఠాయించిన అఖిలపక్ష పార్టీల నేతలు

కొణిజర్ల: రామనర్సయ్యనగర్‌లో..

బల్లేపల్లిలో షాపులను మూయిస్తున్న నేతలు

మామిళ్లగూడెం : ఉద్యోగుల నిరసన

ఎన్‌పీడీసీఎల్ కార్యాలయం ముందు

పెనుబల్లి: నిలిచిన వాహనాలు

ఎర్రుపాలెం: వామపక్ష నాయకుల ప్రదర్శన

వైరాటౌన్: మూసి ఉన్న వ్యాపార సముదాయం

సత్తుపల్లి రింగ్‌సెంటర్‌లో..

మధిర: రాస్తారోకో చేస్తున్న అఖిలపక్ష నాయకులు

ఎర్రుపాలెం: రింగ్ సెంటర్‌లో ఆటోడ్రైవర్ల నిరసన

ముదిగొండ: నిరసన తెలుపుతున్న అఖిలపక్ష నాయకులు

అఖిలపక్ష రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాల సంయుక్త వేదిక, వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్య వేదిక, సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం తలపెట్టిన దేశవ్యాప్త గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె ఖమ్మం జిల్లాలో విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయా పార్టీలు, సంఘాల నాయకులు నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారు. పలు వాణిజ్య సంస్థలు స్వచ్ఛందంగా మూతపడ్డాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్, మతతత్వ విధానాలను అనుసరిస్తూ కార్మికులు, కర్షకులు, ప్రజల హక్కులు ఖూనీ చేస్తోందని దుయ్యబట్టారు. కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని విపక్ష పార్టీల నేతలు, కార్మిక, రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. **– నెట్‌వర్క్**

తిరుమలాయపాలెం: బస్టాండ్ సెంటర్లో రాస్తారోకో..

బోనకల్లు: అఖిలపక్షం ఆధ్వర్యంలో బంద్

కారేపల్లి: క్రాస్‌రోడ్‌లో ఆటోడ్రైవర్స్ ధర్నా

ఖమ్మం రూరల్: వరంగల్ క్రాస్‌రోడ్డు వద్ద..

వైరాటౌన్: పట్టణంలో వామపక్ష నాయకుల ధర్నా

పెనుబల్లి: వీఎం బంజరలో..

వేంసూరు: మర్లపాడులో వామపక్ష నాయకుల ధర్నా

సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో ఆగిన బస్సులు

ప్రకటన

ఇందుమూలముగా నాక్షయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **నేలకొండపల్లి బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **హలావతు రామ్ ప్రసాద్,** S/o: **రామారావు, వయస్సు** : 28 సం॥లు, **వృత్తి** : వ్యాపారం, **నివాసం** : మంగాపురం తండ గ్రామము, నేలకొండపల్లి మండలం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : ఖమ్మం జిల్లా అశ్వారెన్సుల రిజిష్ట్రారు మరియు కూసుమంచి సబ్ రిజిష్ట్రారు వారి అధికార పరిధిలో ఖమ్మం జిల్లా ప్రజా పరిషత్, నేలకొండపల్లి మండలము, చెరువు మాధారం గ్రామ రెవిన్యూ, మంగాపురం తండ గ్రామ పంచాయితీ పరిధిలోని గ్రామ కంఠం నందు గల ఇ.నెం. 8-78 (With Assessment No. 95) యొక్క స్థల విస్తీర్ణము : 171.00 చ॥గ॥ - 142.97 చ॥మీ॥లో నిర్మించబడిన R.C.C. Roof Houseగల ఇంటి నిర్మాణము : 214.44 చ॥అ॥ మరియు AC Sheet Rof House గల ఇంటి నిర్మాణము : 376.57 చ॥అ॥ అందలి విద్యుత్తు సమస్త ఫిట్టింగ్స్ యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 15873/2023**గల స్థిరాస్తికి హద్దులు :**తూర్పు:** G.P.C.C. Road, **పడమర** : హలావత్ లక్ష్మగారి గృహము, **ఉత్తరం** : భూక్యా కోటేశ్వరరావు గారి గృహము, **దక్షిణం** : రోడ్డు

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

జమలాపురం ఆలయంలో రథసప్తమి వేడుకలు

పాయసం తయారు చేస్తున్న అర్చకులు

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 16: తెలంగాణ తిరుపతిగా పేరుగాంచిన జమలాపురం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా సూర్యభగవానుడికి ఎంతో ప్రీతికరమైన బెల్లం పాయసం తయారు చేసి సూర్యభగవానుడికి నివేదించి అనంతరం ప్రసాదాన్ని భక్తులకు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారి కొత్తూరు జగ్మోహన్‌రావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాసశర్మ, ఆలయ పర్యవేక్షకురాలు విజయకుమారి, వేజెడ్ల సాయికుమార్, వేదపండితులు, అర్చకులు పాల్గొన్నారు.

లక్ష్యసాధన కోసం పతిఒక్కరూ పనిచేయాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 24: లక్ష్యసాధన కోసం ప్రతిఒక్కరూ సమష్టిగా పనిచేయాలని డీఆర్‌డీఏ పీడీ సన్యాసయ్య అన్నారు. డీఆర్‌డీఏ పీడీగా నియమితులైన సన్యాసయ్య శుక్రవారం తొలిసారిగా మండలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్, సెర్ఫ్, ఈజీఎస్ సిబ్బంది, ఉద్యోగులు ఆయనకు స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. అనంతరం వెలుగు, ఈజీఎస్ సిబ్బంది, అధికారుతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాన్ని జిల్లాలో మొదటి వరుసలో ఉంచాలని సూచించారు. ఎంపీడీవో శేషాద్రి, ఏపీఎం అలివేలు మంగమ్మ, ఏపీవో నర్సింహారావు, బండ్ల నాగేశ్వరావు పాల్గొన్నారు.

పిండిప్రోలు యువతికి గురుకుల పీజీటీ పోస్టు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16: ఇటీవల గురుకులాలు ప్రకటించిన ఫలితాల్లో మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన అక్కినపల్లి ప్రణతి గురుకుల బయోజికల్ సైన్స్ విభాగంలో పోస్టుగ్రాడ్యూయేట్ టీచర్ పోస్టు సాధించింది. ఈ మేరకు ఆమె హైదరాబాద్‌లో నియామక పత్రాన్ని అందుకుంది. తల్లిదండ్రులు అక్కినపల్లి కృష్ణ, ఉపేంద్రమ్మల ప్రోత్సాహంతో తాను ఉద్యోగం సాధించానని పేర్కొన్నారు. ప్రణతిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

కూసుమంచి, ఫిబ్రవరి 16: మండలంలోని పెరికసింగారం వద్ద ఆటోను టూవీలర్ ఢీ కొట్టడంతో వ్యక్తి గాయపడిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. నడిగూడెం మండలం వల్లాపురం గ్రామానికి చెందిన ఎస్‌కే చాంద్‌పాషా కూసుమంచి నుంచి వల్లాపురం వెళ్తుండగా జక్కేపల్లి నుంచి కూసుమంచికి వస్తున్న ఆటోను ఢీ కొట్టడంతో చాంద్ పాషాకు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఖమ్మం ఆసుపత్రికి తరలించి కూసుమంచి ఎస్సై కిరణ్‌కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

గడ్డివామి దగ్ధం

పెనుబల్లి, ఫిబ్రవరి 16: ప్రమాదవశాత్తు నిప్పంటుకుని గడ్డివామి దగ్ధమైన ఘటన పెనుబల్లిలో జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన చెన్నారావు తన ఇంటి పేరటిలో గడ్డివామి వేసుకున్నాడు. శుక్రవారం గడ్డివామికి ప్రమాదవశాత్తు నిప్పంటుకుని మంటలు వ్యాపించాయి. గమనించిన గ్రామస్తులు అగ్నిమాపకశాఖకు సమాచారమిచ్చారు.అగ్నిమాపకశాఖ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు.

ఎంపీడీవో, ఎంపీవో బాధ్యతలు స్వీకరణ

కల్లూరు, ఫిబ్రవరి 16: కల్లూరు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీడీవోగా చంద్రశేఖర్, ఎంపీవోగా సురేశ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం వారు మండలంలో చేపట్టిన అభివృద్ధి పనులపై పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో సమీక్షించారు.

ఖమ్మం డెవలప్‌మెంట్ ఫోరం ఏర్పాటు చేస్తాం

ఖమ్మం, ఫిబ్రవరి 16: బీఆర్ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు పలువురు నాయకులు వెల్లడించారు. ఖమ్మం గాంధీచౌక్‌లోని ఓ ప్రైవేటు హోటల్లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పులిపాటి ప్రసాద్, వరదా నర్సింహారావు తదితరులు మాట్లాడారు. ఏ పార్టీలోకి వెళ్లడం లేదని, ఖమ్మం డెవలప్‌మెంట్ ఫోరాన్ని ఏర్పాటు చేసి ఖమ్మం ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

బ్యాంకులు సకాలంలో రుణాలు అందించాలి

వార్షిక రుణ ప్రణాళికలో వివిధ రంగాలకు రూ.8,783 కోట్ల రుణాలు

జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ బి.సత్యప్రసాద్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 16: బ్యాంకులు సకాలంలో రుణాలు అందించి ప్రభుత్వ నిర్దేశిత లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బీ.సత్యప్రసాద్ సూచించారు. ఐడీవోసీలో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపుల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. 2023-24 వార్షిక రుణ ప్రణాళికలో ఇప్పటి వరకు రూ.2,881 కోట్ల స్వల్పకాలిక పంట రుణాలు ఇచ్చినట్లు చెప్పారు. అలాగే, ప్రాధాన్య రంగాలకు రూ.6,135 కోట్లు, అప్రధాన్య రంగాలకు రూ.2,648 కోట్లు కలిపి మొత్తం రూ.8,783 కోట్లు బ్యాంకుల ద్వారా అందించినట్లు వివరించారు. ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారులకు సకాలంలో రుణాలు అందజేసి వారికి ప్రయోజనం కల్పించాలని సూచించారు. రిజర్వు బ్యాంకు సూచనల మేరకు ప్రజలందరికీ నూరు శాతం డిజిటల్ సేవలు అందించేందుకు కృషి చేయాలన్నారు. బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.

కేఎంసీ సహాయ కమిషనర్ బదిలీ

ఖమ్మం, ఫిబ్రవరి 16: ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమిషనర్ బీ.సత్యనారాయణరెడ్డిని బదిలీ చేస్తూ మున్సిపల్ శాఖ ప్రధాన కార్యదర్శి గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. ఆయనను రంగారెడ్డి తుర్కయాంజల్ మున్సిపల్ కమిషనర్‌గా నియమించారు. నల్లగొండలో పనిచేస్తున్న ఏ.సంపత్‌కుమార్‌ను కేఎంసీ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమించగా శక్రవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

క్విజ్ పోటీలు

కొణిజర్ల, ఫిబ్రవరి 16: సింగరాయపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బిగ్‌హెల్ప్ సంస్థ ఆధ్వర్యంలో క్విజ్ పోటీలు జరిగాయి. మండలవ్యాప్తంగా తొమ్మిది ప్రభుత్వ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు డీఈవో సోమశేఖరశర్మ బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. లక్ష్మీనారాయణ, రామారావు, పీఈటీలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు కంప్యూటర్ వితరణ

మధిర, ఫిబ్రవరి 16: మధిర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులు కొలగాని శ్రీనివాసరావు కుమార్తె, అల్లుడు ప్రవీణ్, భరత్ కుమార్‌ల సౌజన్యంతో పాఠశాలకు రూ.40 వేలు విలువ చేసే కంప్యూటర్‌ను శుక్రవారం అందజేశారు. ఎంఈవో వై ప్రభాకర్, హెచ్ఎం విజయశ్రీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్ల సమీక్ష

కూసుమంచి, ఫిబ్రవరి 16: వచ్చే నెల 8న నిర్వహించనున్న శివరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను చేయాలని మాజీ డీసీపీ, ఆలయ పునర్‌నిర్మాణ కర్త సాధు వీరప్రతాప రెడ్డి అన్నారు. శుక్రవారం కూసుమంచిలోని శివాలయంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఏర్పాట్లపై చర్చించారు. ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, విద్యుత్ శాఖ ఏఈ గ్రేసీ సుజన్, డాక్టర్ కిశోర్, ఈవో శ్రీకాంత్, ఎంపీటీసీ ఉపేందర్, సెక్రటరీ శంకర్, పూజారి శేషగిరి శర్మ,రంగబాలాజీ, జూ.అసిస్టెంట్ విజయలక్ష్మి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ ఆయాలకు టీచర్లుగా ఉద్యోగోన్నతి

పెనుబల్లి, ఫిబ్రవరి 16: కల్లూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీతారాంపురం, కొత్త కారాయిగూడెం అంగన్‌వాడీల ఆయాలు టీచర్లుగా ఉద్యోగోన్నతి పొందారు. వారికి శుక్రవారం సీడీపీవో కృష్ణకుమారి, సూపర్‌వైజర్ మధులత ఉద్యోగోన్నతి పత్రాలు అందజేశారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

కూసుమంచి, ఫిబ్రవరి 16: రోడ్డు ప్రమాదంలో మండలానికి చెందిన మహిళ మృతిచెందిన ఘటన మహబూబాబాద్ జిల్లా సీరోల్ మండలం చింతపల్లి వద్ద గురువారం అర్ధరాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కూసుమంచి మండలం జీళ్లచెరువు గ్రామానికి చెందిన ముద్రబోయిన ఉమ(35) బంధువులు, కుటుంబ సభ్యులతో కలిసి మేడారం జారతకు టాటామ్యాజిక్‌లో వెళ్తున్నారు. వాహనం సీరోల్ వద్దకు వాహనం ఆగిపోయింది. దీంతో మహిళలు దిగి నడుచుకుంటూ వెళ్తుండగా ఎదురుగా లైట్లు లేకుండా ట్రిపుల్ రైడింగ్‌తో వస్తున్న బైక్ ఉమను ఢీ కొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది. ఉమకు భర్త, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సీరోల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఖమ్మం రూరల్‌లో అసిస్టెంట్ కలెక్టర్ పర్యటన

ఫెర్టిలైజర్స్ గోదామును పరిశీలిస్తున్న అసిస్టెంట్ కలెక్టర్

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 16: అసిస్టెంట్ కలెక్టర్ మయాలీగ్ సింగ్, జిల్లా వ్యవసాయ శాఖాధికారిణి విజయ నిర్మలతో కలిసి మండలంలోని ఫెర్టిలైజర్స్ గోదాం, ముత్తగూడెంలోని వర్మీ కంపోస్ట్ యూనిట్‌ను శుక్రవారం పర్యవేక్షించారు. ఫెర్టిలైజర్స్ అలాట్‌మెంట్ డీలర్లకు ఎలా అందిస్తారు, గోదాముల నిర్వహణను డీఏవోను అడిగి తెలుసుకున్నారు.

రూ.299కే మేడారం ప్రసాదం

టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా పంపిణీ

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 16: టీఎస్ ఆర్టీసీ లాజిస్టిక్స్ ద్వారా కేవలం రూ.299కే మేడారం సమ్మక్క- సారలమ్మ ప్రసాదాన్ని అందిస్తున్నామని సత్తుపల్లి ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మి తెలిపారు. పట్టణంలోని డీపోలో శుక్రవారం ఆమె ప్రసాద పంపిణీకి సంబంధించి పేటీఎం క్యూ ఆర్ కోడ్ ప్రతులను ఆవిష్కరించి మాట్లాడారు. ప్రసాదంలో బంగారం(బెల్లం), పసుపు, కుంకుమ ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 91542 98585, 91542 98594లో సంప్రదించాలని సూచించారు.

వద్దిరాజు రవిచంద్రను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

హైదరాబాద్‌లో వద్దిరాజును కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16: రాజ్యసభ అభ్యర్థిగా బీఆర్ఎస్ తరపున రెండోసారి ఎంపికైన వద్దిరాజు రవిచంద్రను శుక్రవారం హైదరాబాద్‌లో తిరుమలాయపాలెం మండల బీఆర్ఎస్ నాయకులు కలిసి పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. వద్దిరాజును కలిసిన వారిలో బీఆర్ఎస్ సోషల్ మీడియా మండల కోశాధికారి బానోత్ సూర్య, గుగులోత్ చిన్నా, ఇస్లావత్ బాసు నాయక్, లచ్చిరామ్, హనుమంతు ఉన్నారు.

ఎంపీహెచ్‌డబ్ల్యూలో 'మహిళా ప్రాంగణం' ప్రతిభ

రఘునాథపాలెం, ఫిబ్రవరి 16: ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫలితాల్లో ఖమ్మం మహిళా ప్రాంగణం విజయదుందుభి మోగించింది. మహిళా ప్రాంగణం అంటే కేవలం కుట్లు, అల్లికలు నేర్పించే ప్రభుత్వ సంస్థ మాత్రమే కాదని, నర్సింగ్ కోర్సులు అందించేందుకు చక్కటి వేదిక అని నిరూపించింది. ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2, 4 ర్యాంకులను కైవసం చేసుకొని తన సత్తాను చాటింది. జిల్లాలోనూ మొదటి స్థానంలో నిలిచింది. అంతేకాదు.. జిల్లాలో మొదటి పది ర్యాంకులను సైతం ఈ మహిళా ప్రాంగణ విద్యార్థులు సొంతం చేసుకోవడం విశేషం. రాష్ట్రస్థాయి ఫలితాల సాధన పట్ల జిల్లా మహిళా పాంగణ అధికారి వేల్పుల విజేత హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర ర్యాంకులు సాధించిన బీరం రచన, సలవాది మనీలలను అభినందించారు.

కుసుమ హరినాథ బాబా కల్యాణం

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 16: మండల కేంద్రంలోని శ్రీకుసుమ హరినాథ బాబా కల్యాణాన్ని శుక్రవారం అర్చకులు ఘనంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా రెండో రోజు శుక్రవారం స్వామి కల్యాణాన్ని జరిపారు. కల్యాణంలో జిల్లా పరిసర ప్రాంతాలకు చెందిన భక్తులు పాల్గొన్నారు.

డీసీసీబీ చైర్మన్‌గా దొండపాటి వెంకటేశ్వరరావు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 16: డీసీసీబీ చైర్మన్‌గా దొండపాటి వెంకటేశ్వరరావు నియమితులయ్యారు. ఇప్పటి వరకు చైర్మన్‌గా ఉన్న కూరాకుల నాగభూషణం.. ఇటీవల అవిశ్వాసంలో తన పదవికి అర్హతను కోల్పోయిన విషయం విదితమే. దీంతో వైస్ చైర్మన్‌గా ఉన్న దొండపాటి వెంకటేశ్వరరావు చైర్మన్‌గా నియమితులయ్యారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

PLOT FOR SALE

★Sunrise Infra హైదరాబాద్-విజయవాడ హైవే సూర్యాపేట DTCP & Rera అప్రూవ్డ్ ప్లాట్లు @ 6,500/- to 8,500/-. 80% బ్యాంక్ లోన్. Ph: 9912005950.
NT-138

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

పాస్‌పోర్ట్ పోయినది

జక్కుల అశోక్, S/o. **సత్తయ్య,** ఇ.నెం. 4-2-125, శ్రీనివాస నగర్, ఖమ్మం కార్పొరేషన్, ఖమ్మం జిల్లా. అనే నేను మా ఇల్లు మారుతుండగా నా య